10-11-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు తండ్రి సమానముగా మురళీధరులుగా తప్పకుండా అవ్వాలి, మురళీధరులైన పిల్లలే తండ్రికి సహాయకులు, తండ్రి వారిపైనే సంతుష్టులవుతారు"

ప్రశ్న:- ఏ పిల్లల బుద్ధి చాలా-చాలా నిర్మానచిత్తముగా అవుతుంది?

జవాబు:- ఎవరైతే అవినాశీ జ్ఞాన రత్నాలను దానం చేసి సత్యమైన దాతలుగా అవుతారో, చురుకైన సేల్స్ మ్యాన్ గా అవుతారో, వారి బుద్ధి చాలా-చాలా నిర్మానచిత్తముగా అవుతుంది. సేవ చేస్తూ-చేస్తూ బుద్ధి రిఫైన్ గా అవుతుంది. దానం చేయడంలో ఎప్పుడూ అభిమానం రాకూడదు. శివబాబా ఇచ్చినది ఇస్తున్నాము అని సదా బుద్ధిలో ఉండాలి. శివబాబా స్మృతి ఉండడం ద్వారా కళ్యాణం జరుగుతుంది.

పాట:- నీవే తల్లివి... (తుమ్హీ హో మాతా...)

ఓం శాంతి. కేవలం మాతాపితల పాటను వినిపించడంతో పేరు ఋజువు అవ్వదు. మొదట శివాయ నమః అన్న పాటను విని, ఆ తర్వాత మాతాపితల పాటను వినిపించినట్లయితే జ్ఞానం గురించి తెలుస్తుంది. మనుష్యులైతే మందిరాలకు వెళ్తారు, లక్ష్మీ-నారాయణుల మందిరాలకు వెళ్తారు, కృష్ణుని మందిరాలకు వెళ్తారు, అందరి ఎదురుగా - నీవే తల్లివి, తండ్రివి... అని అనేస్తారు, దీనికి అర్థం లేదు. మొదట శివాయ నమః అన్న పాటను వినిపించి ఆ తర్వాత మాతాపితల పాటను వినిపించినట్లయితే వారి మహిమ గురించి తెలుస్తుంది. కొత్తవారు ఎవరైనా వస్తే వారి కొరకు ఈ పాటలు బాగున్నాయి. అర్థం చేయించడం సహజమవుతుంది. తండ్రి పేరే శివ, శివుడు సర్వవ్యాపి అనైతే అనరు. అలాగైతే అందరి మహిమ ఒకటే అవుతుంది. వారి పేరే శివ. ఇంకెవరూ తమకు తాము శివాయ నమః అన్న పేరును పెట్టుకోలేరు. వారి మతము మరియు గతి మనుష్య మాత్రుల కన్నా అతీతమైనది. దేవతల మతము కన్నా అతీతమైనది. ఈ జ్ఞానాన్ని నేర్పించేవారు మాతా-పితలే. సన్యాసులలో మాతలు లేరు అందుకే వారు రాజయోగాన్ని నేర్పించలేరు. శివాయ నమః అని ఎవరినీ అనడానికి లేదు. దేహధారులను శివాయ నమః అని ఏమైనా అంటారా. ఇది అర్థం చేయించాలి. కానీ పిల్లలైన మీలో కూడా నంబరువారుగా ఉన్నారు. అక్కడక్కడ మంచి-మంచి పిల్లలు కూడా పాయింట్లు మిస్ చేస్తారు. తమను తాము అన్నీ తెలిసినవారిగా ఎంతగానో భావిస్తారు, ఇందులో హృదయం యొక్క స్వచ్ఛత ఉండాలి. ప్రతి విషయములోనూ సత్యం మాట్లాడాలి, సత్యంగా ఉండాలి - అందుకు సమయం పడుతుంది. దేహాభిమానంలోకి రావడంతో అతి చనువు మొదలైన విషయాలన్నీ వస్తాయి. మేము దేహీ-అభిమానులుగా ఉన్నాము అని ఇప్పుడు ఎవరూ అనలేరు, అలా అయితే కర్మాతీత అవస్థ ఏర్పడుతుంది. నంబరువారుగా ఉన్నారు. కొందరు చాలా కుపుత్రులైన పిల్లలుగా ఉన్నారు. ఎవరు బాబా సేవను చేస్తారు అనేది తెలిసిపోతుంది. ఎప్పుడైతే శివబాబా హృదయాన్ని అధిరోహిస్తారో, అప్పుడు రుద్రమాలలో సమీపముగా ఉండగలరు మరియు సింహాసనానికి యోగ్యులుగా అవ్వగలరు. లౌకిక తండ్రి హృదయాన్ని కూడా సుపుత్రులైన పిల్లలే అధిరోహిస్తారు, వారు తండ్రితోపాటు సహాయకులుగా అవుతారు. ఇది కూడా అనంతమైన తండ్రి యొక్క అవినాశీ జ్ఞాన రత్నాల వ్యాపారము. కావున వ్యాపారములో సహాయం చేసేవారిపై తండ్రి కూడా సంతుష్టులవుతారు. అవినాశీ జ్ఞాన రత్నాలను ధారణ చేయాలి మరియు ధారణ చేయించాలి. మేము ఇన్స్యూర్ చేసుకున్నాము అని కొందరు భావిస్తారు. దాని ఫలమైతే మీకు లభిస్తుంది. ఇక్కడైతే అనేకులకు దానం చేయాలి, తండ్రి వలె అవినాశీ జ్ఞాన రత్నాల మహాదానిగా అవ్వాలి. జ్ఞాన రత్నాలతో జోలెను నింపడానికే తండ్రి వస్తారు, ఇక్కడ ధనానికి సంబంధించిన విషయమేమీ లేదు. తండ్రికి సుపుత్రులైన పిల్లలే ఇష్టమనిపిస్తారు. వ్యాపారము చేయడం తెలియకపోతే వారు మురళీధరుని బిడ్డగా, వ్యాపారస్థుని బిడ్డగా ఎలా పిలువబడగలరు? నేనైతే వ్యాపారం చేయడం లేదు అని సిగ్గు అనిపించాలి. సేల్స్ మ్యాన్ చురుకైవారు అని చూసినప్పుడు, అతడిని భాగస్వామిగా చేసుకుంటారు. ఊరికే ఏమైనా భాగస్వామ్యం లభిస్తుందా. ఈ వ్యాపారములో నిమగ్నమైనట్లయితే బుద్ధి చాలా నిర్మానంగా అవుతుంది. సేవ చేస్తూ-చేస్తూ బుద్ధి రిఫైన్ గా అవుతుంది. మమ్మా-బాబా తమ అనుభవాన్ని వినిపిస్తారు. బాబా నేర్పించేవారు, ఈ బాబా బాగా ధారణ చేసి మురళీని బాగా వినిపిస్తారనైతే తెలుసు. అచ్ఛా, వీరిలో శివబాబా ఉన్నారనుకోండి, వారు ఉన్నారే మురళీధరునిగా, కానీ ఈ బాబాకు కూడా తెలుసు కదా. లేకపోతే అంతటి పదవిని ఎలా పొందుతారు? బాబా అర్థం చేయించారు - ఎల్లప్పుడూ శివబాబా వినిపిస్తున్నారని భావించండి. శివబాబా స్మృతి ఉండడం ద్వారా మీ కళ్యాణం కూడా జరుగుతుంది. వీరిలోకైతే శివబాబా వస్తారు. మమ్మా వారి స్థాయిలో వారు వేరుగా చెప్తారు. వారి పేరును ప్రఖ్యాతం చేయాలి ఎందుకంటే స్త్రీలకు లిఫ్ట్

ఇవ్వడం జరుగుతుంది. అంటారు కదా - ఎలా ఉన్నా, ఏమైె ఉన్నా, నా వారు అని, కావున వారిని సంభాళించాల్సిందే. పురుషులే ఇలా అంటారు. స్త్రీలు - ఎలా ఉన్నా, ఏమైె ఉన్నా, నా వారు... అని అనరు. తండ్రి కూడా అంటారు - పిల్లలు ఎలా ఉన్నా, ఏమైె ఉన్నా, సంభాళించాల్సిందే అని. పేరు కూడా తండ్రిదే ప్రఖ్యాతమవుతుంది. ఇక్కడ తండ్రి పేరైతే ప్రఖ్యాతమయ్యే ఉంది. ఆ తర్వాత శక్తుల పేరు ప్రఖ్యాతమవుతుంది. వారికి సేవ చేసేందుకు మంచి అవకాశం లభిస్తుంది. రోజురోజుకు సేవ చాలా సహజమవ్వనున్నది. జ్ఞానము మరియు భక్తి, పగలు మరియు రాత్రి, సత్య-త్రేతాయుగాలు పగలు, అక్కడ సుఖముంటుంది, ద్వాపర-కలియుగాలు రాత్రి, దుఃఖముంటుంది. సత్యయుగములో భక్తి ఉండదు. ఇది ఎంత సహజము. కానీ భాగ్యములో లేకపోతే ధారణ చేయలేరు. పాయింట్లు అయితే చాలా సహజంగా లభిస్తాయి. మీ ఇంటిని ఉన్నతిలోకి తీసుకువెళ్ళండి అని మిత్ర-సంబంధీకుల వద్దకు వెళ్ళి అర్థం చేయించండి. మీరైతే గృహస్థ వ్యవహారములో ఉండేవారు, కావున చాలా సహజ రీతిలో ఎవరికైనా అర్థం చేయించవచ్చు. సద్గతిదాత ఒక్క పారలౌకిక తండ్రే. వారే శిక్షకుడు కూడా, సద్గురువు కూడా. మిగిలినవారందరూ ద్వాపరము నుండి దుర్గతిపాలు చేస్తూ వచ్చారు. భ్రష్టాచారులు, పాపాత్ములు కలియుగములో ఉన్నారు. సత్యయుగములో పాపాత్ముల మాటే లేదు, ఇక్కడే అజామిళులు, వేశ్యలు, అహల్యలు, పాపాత్ములు ఉన్నారు. అర్ధకల్పం స్వర్గము అని అంటారు. తర్వాత భక్తి ప్రారంభమైతే పడిపోవడం ప్రారంభమవుతుంది. తప్పకుండా పడిపోవాల్సిందే. సూర్యవంశీయులు పడిపోయి చంద్రవంశీయులుగా అవుతారు. ఆ తర్వాత పడిపోతూనే ఉంటారు. ద్వాపరము నుండి అందరూ కింద పడేసేవారే లభిస్తూ వచ్చారు. ఇది కూడా మీకు ఇప్పుడే తెలుసు. రోజురోజుకూ మీలో శక్తి వస్తూ ఉంటుంది. సాధువులు మొదలైనవారికి అర్థం చేయించేందుకు కూడా యుక్తులు వెలువడుతూ ఉంటాయి. పరమపిత పరమాత్మ సర్వవ్యాపి ఎలా అవ్వగలరు? అని తప్పకుండా చివరిలో అర్థం చేసుకుంటారు. అర్థం చేయించేందుకు పాయింట్లు ఎన్నో ఉన్నాయి. భక్తి మొదట అవ్యభిచారిగా, తర్వాత వ్యభిచారిగా అవుతుంది. కళలు తగ్గిపోతాయి. ఇప్పుడు ఏ కళలూ మిగిలి లేవు. వృక్షము మరియు సృష్టి చక్రములో కూడా - కళలు ఏ విధంగా తగ్గుతాయి అనేది చూపించారు. అర్థం చేయించడం చాలా సహజము, కానీ భాగ్యములో లేకపోతే అర్థం చేయించలేరు. దేహీ-అభిమానులుగా అవ్వరు. పాత దేహములో చిక్కుకుని ఉంటారు. తండ్రి అంటారు - ఈ పాత దేహము నుండి మమకారాన్ని తొలగించి స్వయాన్ని ఆత్మగా భావించండి. దేహీ-అభిమానులుగా అవ్వకపోతే పదవి కూడా ఉన్నతమైనది పొందలేరు. చివరిలోనే కూర్చొని ఉండాలని విద్యార్థులు కోరుకోరు కదా. అలా అయితే - మిత్ర-సంబంధీకులు, టీచర్లు, విద్యార్థులు మొదలైనవారందరూ - ఇతడికి చదువు పట్ల ధ్యాస లేదని అర్థం చేసుకుంటారు. శ్రీమతముపై నడవకపోతే అదే పరిస్థితి ఏర్పడుతుందని ఇక్కడ కూడా అర్థం చేసుకుంటారు. ప్రజలుగా ఎవరు అవుతారు, దాస-దాసీలుగా ఎవరు అవుతారు అనేది అర్థమవుతుంది. తండ్రి అర్థం చేయిస్తారు - మీ మిత్ర-సంబంధీకుల కళ్యాణము చేయండి. ఇది నియమము. ఇంట్లో పెద్ద అన్నయ్య ఉంటే తమ చిన్న తమ్ముడికి సహాయం చేయడం అతని బాధ్యత - దీనినే చ్యారిటీ బిగిన్స్ ఎట్ హోమ్ (దానం ఇంటి నుండి ప్రారంభమవుతుంది) అని అంటారు. తండ్రి అంటారు - ధనము ఇచ్చినా ధనము తరగదు... ధనం ఇవ్వకపోతే లభించదు కూడా, పదవిని పొందలేరు. చాలా మంచి అవకాశం లభిస్తుంది. దయార్ద్ర హృదయులుగా అవ్వాలి. మీరు సన్యాసులు, సాధువులపై కూడా దయార్ద్ర హృదయులుగా అవుతారు. మీరంటారు - వచ్చి అర్థం చేసుకోండి. మీకు మీ పారలౌకిక తండ్రి గురించి తెలియదు, ఆ తండ్రి భారత్ కు ప్రతి కల్పము సదా సుఖపు వారసత్వాన్ని ఇస్తారు. ఇది ఎవరికీ తెలియదు. ఆఫీసర్లు కూడా భ్రష్టాచారులైపోయారని అంటారు, మరి శ్రేష్ఠాచారులుగా చేసేదెవరు?

ఈరోజుల్లో సాధు సమాజాలకు చాలా గౌరవముంది. తండ్రి వీరందరిపైన కూడా దయ చూపిస్తారని మీరు రాస్తారు, అది చదివి వారు ఆశ్చర్యపోతారు. ముందుముందు మీ పేరు ప్రసిద్ధమవుతుంది. మీ వద్దకు ఎంతోమంది వస్తూ ఉంటారు. ప్రదర్శనీ కూడా జరుగుతూ ఉంటుంది. చివరికి ఎవరో ఒకరు తప్పకుండా మేల్కొంటారు. సన్యాసులు కూడా మేల్కొంటారు. ఇంకెక్కడికి వెళ్తారు, ఒకటే దుకాణం ఉంది. చాలా అభివృద్ధి జరుగుతూ ఉంటుంది. అర్థం చేయించేందుకు మంచి-మంచి చిత్రాలు వెలువడుతాయి, అవి ఎవరైనా వచ్చి చదవగలిగేలా ఉంటాయి. ఎప్పుడైతే అడవికి నిప్పు అంటుకుంటుందో, అప్పుడు మనుష్యులు మేల్కొంటారు, కానీ అప్పటికే టూ లేట్ అయిపోతుంది. పిల్లలకు కూడా ఇది వర్తిస్తుంది. చివరి సమయంలో ఎంత పరిగెత్తగలరు. రేస్ లో కూడా మొదట కొందరు నెమ్మది-నెమ్మదిగా పరుగెడతారు. గెలిచినందుకు ప్రైజ్ కొందరికే లభిస్తుంది. మీది కూడా ఇది గుర్రపు పందెం వంటిది. ఆత్మిక యాత్ర పరుగును తీయించేందుకు జ్ఞానీ ఆత్మలు కావాలి. తండ్రిని స్మృతి చేయండి, ఇది కూడా జ్ఞానమే కదా. ఈ జ్ఞానం ఇంకెవరికీ లేదు. జ్ఞానం ద్వారా మనుష్యులు వజ్రతుల్యముగా అవుతారు. అజ్ఞానం వలన గవ్వతుల్యముగా అవుతారు. తండ్రి వచ్చి సతోప్రధాన ప్రారబ్ధాన్ని తయారుచేయిస్తారు. ఆ తర్వాత అది కొద్ది-కొద్దిగా తగ్గుతూ వస్తుంది. ఈ

పాయింట్లు అన్నింటినీ ధారణ చేసి కర్మలలోకి తీసుకురావాలి. పిల్లలైన మీరు మహాదానులుగా అవ్వాలి. భారత్ ను మహాదాని అని అంటారు ఎందుకంటే ఇక్కడే మీరు తండ్రికి తనువు-మనస్సు-ధనము అన్నింటినీ అర్పణ చేస్తారు. కావున తండ్రి కూడా సర్వస్వాన్నీ అర్పణ చేస్తారు. భారత్ లో ఎంతోమంది మహాదానులు ఉన్నారు. మిగిలిన మనుష్యులందరూ అంధశ్రద్ధలో చిక్కుకుని ఉంటారు. ఇక్కడ మీరు ఈశ్వరుని శరణాగతిలోకి వచ్చారు. రావణుని కారణంగా దుఃఖితులుగా అయి రాముని ఆశ్రయాన్ని తీసుకున్నారు. మీరందరూ శోకవాటికలో ఉండేవారు. ఇప్పుడు మళ్ళీ అశోక వాటికలోకి అనగా స్వర్గములోకి వెళ్ళాలి. స్వర్గ స్థాపన చేసే తండ్రి శరణాగతిని తీసుకున్నారు. కొందరు బాల్యములోనే బలవంతం మీద వచ్చారు, కావున వారికి ఇక్కడ శరణాగతిలో సుఖము అనుభవమవ్వదు. వారి భాగ్యములో లేదు, వారికి మాయా రావణుని శరణు కావాలి. ఈశ్వరుని శరణాగతి నుండి బయటపడి మాయ శరణులోకి వెళ్ళాలనుకుంటారు. ఇది ఆశ్చర్యకరమైన విషయము కదా.

ఈ శివాయ నమః అనే పాట బాగుంది. మీరు వినిపించవచ్చు. మనుష్యులైతే దీని అర్థాన్ని అర్థం చేసుకోలేరు. మీరు అంటారు - మేము శ్రీమతముపై యథార్థ అర్థాన్ని వివరించగలము. వారైతే బొమ్మలాట ఆడుతూ ఉంటారు. డ్రామానుసారంగా ఈ పాటల సహాయం కూడా లభిస్తుంది. తండ్రికి చెందినవారిగా అయి సేవాధారులుగా అవ్వకపోతే హృదయాన్ని ఎలా అధిరోహించగలరు. కొందరు పిల్లలు కుపుత్రులుగా అయితే, ఎంతటి దుఃఖాన్ని ఇస్తూ ఉంటారు. ఇక్కడైతే - తల్లి మరణించినా హల్వా తినాలి, పత్ని మరణించినా కానీ హల్వా తినాలి, ఏడవడం-రోదించడం చేయకూడదు. డ్రామాపై దృఢముగా ఉండాలి. మమ్మా-బాబా కూడా వెళ్ళిపోతారు, అనన్య పిల్లలు కూడా అడ్వాన్స్ గా వెళ్ళిపోతారు. పాత్రనైతే అభినయించాల్సిందే. ఇందులో చింతించాల్సిన విషయము ఏముంది? సాక్షిగా అయి మనం ఆటను చూస్తాము. అవస్థ సదా హర్షితంగా ఉండాలి. బాబాకు కూడా ఆలోచనలు వస్తాయి, అవైతే తప్పకుండా వస్తాయి అని నియమం చెప్తుంది. మమ్మా-బాబా పరిపూర్ణులుగా అయిపోయారు అనేమీ కాదు. పరిపూర్ణ అవస్థ అంతిమంలో ఏర్పడుతుంది. ఈ సమయంలో ఎవరూ తమను తాము పరిపూర్ణులుగా చెప్పుకోలేరు. ఏదైనా నష్టం కలుగుతుంది, ఏదైనా గొడవ జరుగుతుంది, వార్తాపత్రికలలో బి.కే.ల గురించి హాహాకారాలు జరుగుతాయి, ఇవన్నీ కల్పక్రితము జరిగాయి. చింతించే విషయం ఏముంది, 100 శాతం అవస్థ చివరిలో ఏర్పడనున్నది. ఎప్పుడైతే దయార్ద్ర హృదయులుగా అవుతారో, తమ సమానంగా తయారుచేస్తారో, అప్పుడు తండ్రి హృదయాన్ని అధిరోహిస్తారు. ఇన్స్యూర్ చేసుకున్నారు, అది వేరే విషయము. అదైతే మీ కొరకే చేసుకుంటారు. ఇక్కడైతే జ్ఞాన రత్నాల దానాన్ని ఇతరులకు చేయాలి. తండ్రిని పూర్తిగా స్మృతి చేయకపోతే వికర్మల భారము ఏదైతే శిరస్సుపై ఉందో, అది తెరుచుకుంటుంది. ప్రదర్శనీలో కూడా అర్థం చేయించేవారు యోగ్యులుగా ఉండాలి. తెలివైనవారిగా అవ్వాలి. రాత్రివేళ స్మృతి చేయడంలో ఆనందం కలుగుతుంది. ఈ ఆత్మిక ప్రియుడిని మళ్ళీ ప్రభాత సమయంలో స్మృతి చేయాలి. బాబా, మీరు ఎంత మధురమైనవారు, ఎలా ఉన్న మమ్మల్ని ఎలా తయారుచేస్తున్నారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. హృదయంతో సదా సత్యముగా ఉండాలి. సత్యము మాట్లాడాలి, సత్యముగా నడుచుకోవాలి. దేహాభిమానానికి వశమై స్వయాన్ని అన్నీ తెలిసినవారిగా భావించకూడదు. అహంకారములోకి రాకూడదు.

2. సాక్షిగా అయి ఆటను చూడాలి. డ్రామాపై దృఢంగా ఉండాలి. ఏ విషయం గురించి చింతించకూడదు. అవస్థను సదా హర్షితంగా ఉంచుకోవాలి.

వరదానము:- స్వరాజ్యము యొక్క సత్తా ద్వారా విశ్వ రాజ్య సత్తాను ప్రాప్తి చేసుకునే మాస్టర్ సర్వశక్తివాన్ భవ

ఈ సమయంలో ఎవరైతే స్వరాజ్య సత్తా కలవారిగా అనగా కర్మేంద్రియాజీతులుగా ఉన్నారో, వారే విశ్వ రాజ్య సత్తాను ప్రాప్తి చేసుకుంటారు. స్వరాజ్య అధికారులే విశ్వ రాజ్య అధికారులుగా అవుతారు. కావున చెక్ చేసుకోండి - ఆత్మ యొక్క శక్తులైన మనస్సు-బుద్ధి మరియు సంస్కారాలు ఏవైతే ఉన్నాయో, ఈ మూడింటికి ఆత్మ యజమానిగా ఉందా? మనస్సు మిమ్మల్ని నడిపిస్తుందా లేక మీరు మనసును నడిపిస్తున్నారా? అప్పుడప్పుడు సంస్కారాలు తమవైపుకు ఆకర్షించడం లేదు కదా? స్వరాజ్య అధికారీ స్థితి సదా మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి, అందులో ఏ శక్తి యొక్క లోటు లేదు.

స్లోగన్:- సర్వ ఖజానాలకు తాళంచెవి అయిన ''నా బాబా'' తోడుగా ఉన్నట్లయితే ఏ ఆకర్షణా ఆకర్షించలేదు.